PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్ సంపుటి : 01 సంచిక : 333 గురువారం, జూన్ 25 2026, పేజీలు - 5 వెల : 5 రూ/-

approved by Govt of INDIA, TELANGANA
DK MEDIA
OUR SERVICES
* NEWS PAPER * DK ADS & PROMOTIONS
* NEWS CHANNEL * DK PRINTERS
* DK GRAPHICS * DK PUBLICATIONS
WE'RE HIRING REPORTERS
for more details 9440711117, www.vishalajyothi.com

### తెలంగాణలో నేటి నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ

## ప్రారంభం




**హైదరాబాద్ :** ఓటర్ల జాబితా సవరించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఇందుకోసం జీహెచ్ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) పరిధిలో అధికారులు సిద్ధమయ్యారు. సర్ ప్రక్రియలో శుక్రవారం నుంచి జులై 24 వరకు ఇంటింటి గణనకు వచ్చే బీఎల్?వోలు ఒక కుటుంబంలో ఎంత మంది ఓటర్లు ఉంటే అన్ని ఎన్యుమరేషన్ ఫారాలు విడివిడిగా ఇస్తారు. వీటిని ఓటరు విధిగా తన పాస్?పోర్ట్ సైజ్ ఫొటోను జత చేసి పుట్టిన తేది, ఆధార్ కార్డు నెంబర్, ఫోన్ నెంబర్, తల్లిదండ్రుల వివరాలు, వారి ఓటు హక్కు వివరాలను నింపి అందజేయాల్సి ఉంటుంది. లేదా నేరుగా ఎన్నికల సంఘం యాప్?లో అప్లోడ్ చేయవచ్చు. ఒకవేళ ఇంటి వద్ద లేని పక్షంలో చేసుకోవాలని, జూలై 24 లోగా అప్లోడ్ చేసి ఎక్నాలెడ్జిమెంట్‌ను బీఎల్‌వోలకు అందజేయాలి. అలా చేసిన ఫారమ్స్‌ను బీఎల్‌వోలు క్షుణ్ణంగా పరిశీలించి ఓటును నిర్ధారిస్తారు. బీఎల్ఏలకు శిక్షణ : ఇందుకు గాను హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో 4,062 పోలింగ్ స్టేషన్లలో 47,36,669 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో ఇప్పటికే 22 లక్షల 9 వేల 647 మంది ఓటర్లు మ్యాపింగ్ చేశారు. ఇంకా 25 లక్షల 27 వేల 22 మంది ఓటర్లను మ్యాపింగ్ చేయాల్సి ఉంది. వీరందరికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసేందుకు జిల్లావ్యాప్తంగా 4,062 మంది బీఎల్?వోలను నియమించారు. అలాగే వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన 10,901 మంది బీఎల్ఏలను నియామకం పూర్తి చేసి వారికి తగిన శిక్షణ ఇచ్చారు.

### పేదల ఓట్లు పోతే వాళ్ల ఆధార్ కార్డు,

## రేషన్ కార్డు పోతుంది

- ◆ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులకు సీఎం రేవంత్ ఆదేశం
- ◆ మహేశ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జూమ్ సమావేశంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి
- ◆ ఎస్ఐఆర్‌పై నిర్లక్ష్యంగా వ్యవహస్తే క్షమించేది లేదని స్పష్టం



**హైదరాబాద్ :** రాష్ట్రంలో ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా పేదలు, బడుగు బలహీన వర్గాలు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇవాళ జరిగిన జూమ్ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌లు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, బీఎల్ఏలు, సర్పంచ్‌లు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించడంతో పాటు ప్రతి అర్హత గల ఓటును కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీకి నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోం : రాష్ట్రంలో రేపటి నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. ఈ ప్రక్రియను సీరియస్‌గా పరిగణిస్తోంది. ఇవాళ ఉదయం జరిగిన జూమ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్?లు పాల్గొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ బాధ్యులు మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ విషయంలో కొందరు నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీకి నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. జిల్లాల వారీగా నిర్వహించిన అవగాహన సదస్సులకు చెందిన పూర్తి వివరాలు తన వద్ద ఉన్నాయని, ఎవరెవరు నిర్లక్ష్యం చేస్తున్నారో పేర్లతో సహా వెల్లడించగలనని, కానీ ఆ పరిస్థితులు తెచ్చుకోవద్దని హెచ్చరించారు. ఎస్ఐఆర్‌పై విస్తృత అవగాహన కల్పించండి : ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం సూచించారు. ఇన్?ఛార్జ్ మంత్రులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించిన రేవంత్ రెడ్డి, ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. పేదల ఓట్లు అలాంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ఉందన్నారు. పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఎస్ఐఆర్ విషయంలో పార్టీ నిర్ణయాలను పట్టించుకోని ఇన్‌ఛార్జ్‌లను తొలగించి కొత్తవారిని నియమిస్తామని హెచ్చరించారు.

### విద్యార్థులను ఉగ్రవాదులంటారా వెంటనే

## రాజీనామా చేయాల్సిందే



**న్యూ ఢిల్లీ :** నీట్ పేపర్ లీక్‌కు సంబంధించి విద్యార్థులు చేపట్టిన నిరసనలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలు తీవ్రచర్చకు దారితీశాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై, విద్యాశాఖ మంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసిన ప్రభుత్వం ఇప్పుడు ప్రశ్నించే వారిని ఉగ్రవాదులుగా ముద్ర వేస్తోందని ఆరోపించారు. ఎక్స్‌లో స్పందించిన ఖర్గే, కేంద్ర ప్రభుత్వ హయాంలో అనేక పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొన్నారు. "90 పేపర్ లీక్‌లు జరిగాయి. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింది. నీట్ పేపర్ లీక్ ఘటనతో 20 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఎన్నో కుటుంబాలు తీవ్ర వేదనను అనుభవిస్తున్నాయి. అయినా విద్యాశాఖ మంత్రి తన పదవిని అంటిపెట్టుకుని ఉండటమే విద్యార్థుల గొంతును ఉగ్రవాదులగొంతుగా అభివర్ణిస్తున్నారు

### ఒక్క అర్హులైన ఓటరు పేరు కూడా పోకుండా

## జాగ్రత్తలు తీసుకోవాలి



**హైదరాబాద్ :** ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంతోపాటు ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని కార్యకర్తలు సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఒక్క అర్హులైన ఓటరు పేరు కూడా పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కేటీఆర్ సూచించారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ఇంటింటికీ వెళ్లి చేపట్టండి. డిజిటల్ రూపంలో అత్యంత సులువుగా పార్టీ సభ్య నమోదు చేపట్టేందుకు ప్రత్యేకంగా యాప్ తెచ్చాం. పదేళ్లు తపస్సులా తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేశాం. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తీసుకుంటా. మోడీ ఎంత చెబితే అంతే పంట కొంటామని కాంగ్రెస్ చేతులెత్తేసింది. కాంగ్రెస్ ను త్వరలో కాటికి పంపడమే ఇక మిగిలిందని పిలుపునిచ్చారు కేటీఆర్. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వర రావు, ఎమ్మెల్సీలు తాతా మధు, తక్కెళ్లపల్లి రవీందర్, మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు లింగాల కమల్?రాజు, కూరాకుల నాగేశ్వరరావు, దిండిగాల రాజేందర్, ఏనుగుల రాకేశ్ రెడ్డి, బొమ్మెర రామ్మూర్తి , ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### బాల్క సుమన్‌కు

## బెయిల్ మంజూరు




**హైదరాబాద్ :** వివాదాస్పద వ్యాఖ్యలు కేసులో అరెస్టైన మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌కు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇద్దరి పూచీకత్తులతో ఆయనకు బెయిల్ ఇచ్చారు. గత నెల 26న తెలంగాణ భవన్‌లో జరిగిన టీబీజీకేఎస్ సమావేశంలో బాల్క సుమన్ మాట్లాడారు. అందులో నాంపల్లి లోని సింగరేణి భవన్‌తోపాటు మందమర్రిలోని జీఎం కార్యాల యంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యా యి. దీనిపై సింగరేణి భవన్ అధికారులు నాం పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమం లో పోలీసులు మే30న బాల్క సుమన్ అరెస్టు చేశారు. ఈ కేసులో తాజాగా బెయిల్ మంజూ రైంది. ప్రస్తుతం చంచల్ గూడజైలులో ఉన్న బాల్క సుమన్ విడుదల కానున్నారు. అసలేం జరిగింది : సింగరేణి కార్యాలయాలు, రైలు పట్టాలపై బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మిలిటెంట్ తరహా ఉద్యమాలు చేయాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుమన్‌పై 326(జి), 351(3), 353(1)(బి), రెడ్ విత్ 55, రెడ్ విత్ 61(2)(ఎ), బీఎన్ఎస్ 4 పీడీపీపీఏ కింద కేసు నమోదు చేశారు. పోలీసులకు వ్యతిరేఖంగా నినాదాలు : బాల్క సుమన్‌ను మే 30న అరెస్ట్? చేసేందుకు పోలీసులు రావడంతో కొంతసేపు తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు గో బ్యాక్ అంటూ పార్టీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ పరిస్థితుల నేపథ్యంతో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు. పోలీసుల తో బీఆర్ఎస్ లీగల్ టీం సభ్యులు మాట్లాడారు. అనంతరం నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి, అబిడ్స్ ఏసీపీ ప్రవీణ్ కుమార్, నాంపల్లి సీఐ సైదులుతో కలిసి సుమన్‌ను విచారించారు. సింగరేణి కార్యాలయాలు, రైలు పట్టాలపై వ్యాఖ్యల వెనక ఆంతర్యమేంటని, ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఎందుకు చేయాల్సి వచ్చిందంటూ ప్రశ్నించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. సుమన్‌పై ఫిర్యాదు చేసిన సింగరేణి సెక్యూరిటీ ఇన్స్‌పెక్టర్ ఆనంద్ స్టేట్‌మెంట్‌ను సైతం రికార్డు చేశారు. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచగా న్యాయమూర్తి సుమన్‌కు 14 రోజుల రిమాండ్ విధించారు.

### ఒకప్పుడు కేజీఎఫ్ గురించి దేశవ్యాప్తంగా చర్చ

## ఇప్పుడు జొన్నగిరి

**కర్నూలు జిల్లా:** రాయలసీమను రత్నాలసీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభమైందని సీఎం చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు కేజీఎఫ్ గురించి దేశవ్యాప్తంగా చర్చ జరిగేది. ఇప్పుడు దేశవ్యాప్తంగా జొన్నగిరి గురించి చర్చ జరుగుతుందన్నారు. చమురు తర్వాత దిగుమతికి అధికంగా విదేశీ మారక ద్రవ్యం వాడేది బంగారానికే అన్నారు. ఇక్కడ ఏడాదికి టన్ను బంగారం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. ఇప్పటికి 400 కిలోల సామర్థ్యంతో ప్రారంభమైందని, భవిష్యత్తులో వెయ్యి కిలోలకు చేరుతుందన్నారు. ఇప్పటికే 800 ఉద్యోగాలు వచ్చాయి, త్వరలో 1500 మందికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో 5 వేల మందికి ఈ గోల్డ్ మైన్స్‌లో ఉపాధి దొరుకుతుందని తెలిపారు. స్వర్ణగిరి రాష్ట్రానికి ఆదర్శంగా తయారవుతుందని స్పష్టం చేశారు. జొన్నగిరిని సువర్ణగిరిగా మార్చుకుందామా? : కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో బంగారం శుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించిన సీఎం, ప్లాంటు రెండో యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "గోల్డ్ మైనింగ్‌తో జొన్నగిరిలో పూర్వ వైభవానికి శ్రీకారం చుట్టామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. "రాయలసీమను రతనాల సీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభమవుతుంది. ఈ ప్రాంతాన్ని గతంలో సువర్ణగిరి అని పిలిచేవారు.



అశోకుడి నాలుగో రాజధాని ఇది. జొన్నగిరిని సువర్ణగిరిగా మార్చుకుందామా? వందల ఏళ్ల క్రితమే ఈ ప్రాంతం బంగారం, రత్నాలతో నిండింది. అశోకుడి శాసనాలు ఈ ప్రాంత వైభవాన్ని చాటి చెబుతున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి సీమను కాపాడాలనే ఆలోచన చేసిన వ్యక్తి ఎన్టీఆర్. రాయలసీమకు ఇన్ని పరిశ్రమలు వస్తాయని అనుకున్నారా? దేశంలోనే అతిపెద్ద డ్రోన్ సిటీ కర్నూలులో వస్తోంది. త్వరగా కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తాం. 2028 నాటికి రాయలసీమలో స్టీల్ ప్లాంట్ ప్రారంభిస్తాం." – సీఎం చంద్రబాబు

## హైదరాబాద్ ఎల్బీనగర్ పరిధిలో దారుణం.

### - దివ్యాంగురాలిపై అత్యాచారం

**హైదరాబాద్, జూన్ 24:** నగరంలోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోరమైన ఘటన వెలుగుచూసింది. ఇంట్లో ఒంటరిగా ఉన్నదివ్యాంగురాలిపై ఓ దుర్మార్గుడు అత్యాచారానికి ఒడిగట్టాడు. బాధితురాలికి మాట్లాడే, వినే శక్తి లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మహిళ మెడ, చేతులకు స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఎల్బీనగర్ పోలీసులు రంగంలోకి దిగారు. బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాగా, నిందితుడిని పట్టుకునేందుకుఆప్రాంతంలోని సీసీటీవీ దృశ్యాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సీసీ ఫుటేజి ఆధారంగా దర్యాప్తును ముమ్మరం చేశామని, త్వరలోనే నిందితుడిని అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు

### తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే

## కుట్రలు వెంటనే విరమించాలి

**హైదరాబాద్, జూన్ 24:** తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను తక్షణమే విరమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి టి. హరీశ్ రావు స్పష్టం చేశారు. తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు ఆయన సూచిం చారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు. 'సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అతిపెద్ద అన్యాయాల్లో నీళ్ల దోపిడీ ఒకటి. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావా ల్సిన వాటాను దశాబ్దాల పాటు దోచుకో వడంతో లక్షల ఎకరాలు బీడు భూములుగా మారాయి. ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత



బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ భూములకు మళ్లించి కరవును పారద్రోలి, పాలమూరు వంటి వలసల జిల్లాలను పచ్చని పంటలతో కళకళలాడేలా చేసింది'. 'అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ జల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యతను విస్మరించి, రాష్ట్ర ప్రయోజనాలను పక్క రాష్ట్రాల వద్ద తాకట్టు ప్రమాదకరమైన విధానాలను అవలం బిస్తోంది.

గురువారం,
జూన్ 25 2026

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



# ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీ

**ద్రతా ప్రమాణాల ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలి**
**బీజేపీ పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం మోపుతున్నాయని బీజేపీ పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారినికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై సమగ్ర విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఈవోని కోరారు. పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఫిట్‌నెస్ లేని పాఠ శాల బస్సులు నడుస్తున్నాయని అవసరమైన అనుమతులు లేకుండానే రవాణా సేవలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా అనేక పాఠశాలల్లో ఫైర్ సేఫ్టీ(అగ్నిమాపక) అనుమతులు లేకపోవడం విద్యార్థులకు ఆటస్థలాలు (ప్లేగ్రౌండ్స్) లేకపోయినా అనుమతులు పొందడం వంటి అంశాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. విద్యార్థుల భద్రత నాణ్యమైన విద్య తల్లిదండ్రుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ ఎల్లప్పుడూ పోరాడుతుందని శీలం విద్యాసాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కలంకార్ రాజశేఖర్, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, అలివేలు, పట్టణ కార్యదర్శి సుహాసిని, మహి ళా మోర్చా అధ్యక్షులు యామిని, ఎస్టి మోర్చా అధ్యక్షులు భూక్యా పూర్ణ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు హృదయ్, బీజేపీ జిల్లా నాయకులు నోముల రమేష్, ఆది మూల రాములు, రాయుడు నాగేశ్వరరావు, రాజమౌళి కార్య కర్తలు ఉమా మహేశ్వరరావు భాస్కర్ గౌడ్, జగదీష్, రవి శంకర్ పలువురు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రత లోపిస్తే సహించేది లేదు

**గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో శుభ్రత కనిపించాలి**
**24 గంటల్లో పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలి**
**ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలిజిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** ప్రభుత్వ విద్యాసంస్థల్లో అపరిశుభ్రత లోపిస్తే సహించేది లేదని గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో శుభ్రత కనిపించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. అశ్వాపురం మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృతంగా పర్యటించి పాఠశాలలు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా అశ్వాపురం మండలం గొందిగూడెం గిరిజన ఆశ్రమ గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ల్యాబ్ తరగతి గదులు వసతి గృహాలు వంటశాల పాఠశాల ఆవరణను పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్‌లో కంప్యూటర్లు దుమ్ము ధూళితో అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నాలుగు నెలల క్రితం పాఠశాల సందర్శన సందర్భంగా ఇదే అంశంపై సూచనలు చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను సక్రమంగా నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయమై సంబంధిత సీటీవోతో ఫోన్‌లో మాట్లాడి కంప్యూటర్ ఇన్‌స్పెక్టర్ కాంట్రాక్టును రద్దు చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుని గది వంటశాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు వడ్డించటానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడం లేదని గుర్తించి హాస్టల్ వార్డెన్‌ను వివరణ కోరారు. విద్యార్థుల సంఖ్య ఎంత ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. వసతి గృహాలను తనిఖీ చేసిన సందర్భంగా అక్కడ కూడా పరిశుభ్రత లోపాలను గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సిబ్బందితో మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుని గది మినహా పాఠశాలలోని మిగతా అన్ని ప్రాంతాల్లో పరిశుభ్రత లోపించిందని అసహనం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణ తరగతి గదులు వసతి గృహాలు వంటశాల తదితర ప్రాంతాల్లో 24 గంటల్లో పూర్తి స్థాయిలో పరిశుభ్రత చర్యలు చేపట్టి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పరిశుభ్రత లోపాలు మెనూ అమలులో నిర్లక్ష్యంపై హాస్టల్ వార్డెన్‌కు మెమో జారీ చేయాలని ఆదేశించారు. కొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం మధ్యాహ్న భోజన నాణ్యత మెనూ అమలుపై వివరాలు తెలుసుకున్నారు. ఇటీవల పాఠశాలలో చేరిన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకుని హాజరు నమోదును యాప్ ద్వారా పరిశీలించారు. విద్యార్థుల హాజరును ప్రతి రోజూ సక్రమంగా నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అనంతరం అశ్వాపురం మండలం ఎలకలగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి చేపడుతున్న సర్వే విధానం దరఖాస్తుల పరిశీలన యాప్ ద్వారా వివరాల నమోదు తీరు ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వివరాలను నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి సర్వే నిర్వహించాలని అర్హత కలిగిన ఏ ఒక్క కుటుంబం కూడా సర్వేకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యాప్‌లో నమోదు చేసే వివరాలు ఖచ్చితంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు నమోదైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ధృవీకరించాలని సూచించారు. సర్వే పురోగతిని ఎంపీడీవో జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అశ్వాపురం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం మొత్తం 3,448 దరఖాస్తులు ఎల్-1 స్థాయిలో ఉన్నాయని, వాటిలో 2,075 దరఖాస్తుల సర్వే పూర్తయిందని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 409 గుడిసెలను గుర్తించినట్లు వివరించారు. మిగిలిన దరఖాస్తుల సర్వేను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అశ్వాపురం ఎంపీడీవో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలో ఫీజుల వసూళ్లపై చర్యలు తీసుకోండి



**మహబూబాద్ జిల్లా, విశాలజ్యోతి:** మహబూబాద్ జిల్లా తొర్రూర్ మున్సిపాలిటీలో పాలకుర్తి నియోజకవర్గ జనసేన పార్టీ తొర్రూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పలు ప్రైవేటు పాఠశాలలో ఫీజుల నియంత్రణ, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ టై బెల్టులు అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రుల పై ఆర్థిక భారం మోపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవా లని మరియు తొర్రూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలపై మండల విద్యాధికారి మహంకాళి బుచ్చయ్య గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ పాలకుర్తి నియో జకవర్గ నాయకులు కుంభం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో శిధిలావస్థలో ఉన్న ఉన్న ప్రహరీ గోడను వెంటనే నిర్మిం చాలన్నారు. పాఠశాల ఆవరణలో నీరు నిల్వ ఉండే ప్రదేశంలో మట్టిని పోయించి చదును చేయించాలని, పాఠశాలలో కిచెన్ షెడ్ పూర్తిగా నిరుపయోగంగా ఉండడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆరుబయటే వంట చేస్తున్నారని ఎంఈఓ గారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు రక్షిత మంచినీటి సౌకర్యాలు వెంటనే కల్పించాలని ఈ సంద ర్భంగా వారు డిమాండ్ చేశారు. బుచ్చయ్య గారు స్పందిస్తూ తమ పరిధిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తానని, ప్రహరీ గోడ నిర్మాణ విషయం గూర్చి జిల్లా విద్యాశాఖ అధికారికి సమాచారం అందించినట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకు లు పల్లెర్ల రమేష్, గట్ల సతీష్, జక్కుల శంకర్, చింతల మధు పాల్గొన్నారు.

# కేయూలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ వేడుకలు



**వరంగల్, విశాలజ్యోతి:** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం-2026 సందర్భంగా "ఆరోగ్యవంతమైన యువత బలమైన దేశం" అనే అంశంపై కాకతీయ విశ్వవిద్యాలయం విద్యా ర్థి వ్యవహారాల డీన్ కార్యాలయం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 25 గురువారం మధ్యాహ్నం 3.00 గంటలకు కాకతీయ విశ్వవిద్యాలయం సెనేట్ హాలులో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ మామీడాల ఇస్తారీ తెలిపారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ ఉపకుల పతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారనీ అంతేకాకుండా రిజిస్ట్రార్ ఆచార్య వి. రాంచంద్రమ్, ఉపకులపతి ప్రత్యేక అధికారి (ఓ.ఎస్.డీ) ఆచార్య బి. వెంకట్రామ్ రెడ్డి, కేయూ పాలక మండలి సభ్యురాలు శ్రీమతి అనితా రెడ్డి, యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ఆచార్య జె. కృష్ణవేణి గౌరవ అతిథులుగా పాల్గొంటారనీ తెలిపారు. వరంగల్ డ్రగ్ కంట్రోల్ టీమ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వై. సతీష్ ముఖ్య వక్తగా పాల్గొని మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలు, చట్టపరమైన అంశాలు, యువత బాధ్యత, మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థుల పాత్రపై అవగాహన కల్పించనున్నారనీ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న విద్యార్థుల సృజనాత్మక పోటీలలో భాగంగా బుధవారం జరిగిన పెయింటింగ్, వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులతో పాటు, గురువారం నిర్వహించనున్న పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో విజేతలకు కార్యక్రమంలో ప్రశంసాపత్రాలు (సర్టిఫికెట్లు) మరియు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ప్రొఫెసర్ మామీడాల ఇస్తారీ తెలిపారు. ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించడం, సమాజానికి సానుకూల సందేశాన్ని అందించడం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన యాంటీ-డ్రగ్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, అధ్యాపకులు, అధికారులు, పరిశోధక విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ మామీడాల ఇస్తారీ విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవరచుకోవడం ద్వారా బలమైన భారతదేశ నిర్మాణానికి యువత తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కో- ఆర్డినేటర్లుగా డా కే. ప్రియాంక, డా. ఎన్. సుకన్య, డా ఎం. సంగీత్ కుమార్, డా.ఎల్. సూర్యనారాయణ వ్యవహరిస్తున్నారని తెలిపారు.

# విత్తన మేళాను సందర్శన



**జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర**

**విశాల జ్యోతి (దంతాలపల్లి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వారం రోజుల పాటు చేపట్టిన విత్తన మేళా దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళాను జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర మరియు ఇంచార్జి ఏడిఏ శ్రీదేవి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ వారం రోజులపాటు 23 జూన్ నుండి 30వ తారీకు వరకు రైతు వేదికల లో విత్తనమేళను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మేళా లో భాగంగా రైతు వేదికల్లో రైతులకు కావలసిన పెసర మినుములు కంది మరియు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఏడు రకాల వరి విత్తనాలు వాటితో పాటుగా నానో యూరియా నానో డీఏపీ మరియు కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఎలినినో ప్రభావంతో దేశ వ్యాప్తంగా ముఖ్యంగా తెలంగాణ లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతు లు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మెట్ట పంటలు వేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ లో 7 రకాల వరి ధాన్యలను సూచించిందని ఈ రకాలను మాత్రమే క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వరిస్తుందని తెలిపారు. అలాగే వ్యవసాయంలో యూరియా వాడకం తగ్గించాలని యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడకాన్ని రైతులు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వాహిని ఏఈవోలు హర్షవర్ధన్ విత్తన డీలర్లు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

#### కేజీబీవీనందు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ కొరకు

# దరఖాస్తుల స్వీకరణ



**మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి**

**విశాల జ్యోతి (దంతాలపల్లి ):** దంతాలపల్లి మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో హిందీ మరియు గణితం గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ వరకు 24 నుండి 26 వరకు దరఖాస్థుల స్వీకరణ జరుగుతుందన్నారు. కేజీబీవీలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల భర్తికి అర్హులైన మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో తేలిపారు. 6వ తరగతి నుండీ 9వ తరగతి వరకు గణితం హిందీ బోధించటానికి కావాల్సిన అర్హత గల అభ్యర్థులు సంబంధిత సబ్జెక్ట్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మరియు బీఈడీ పూర్తి చేసి ఉండాలన్నారు టెట్ క్వాలిఫై అయి ఉండాలి. అర్హత గల మహిళ అభ్యర్థులు తమ విద్యార్హతల ధృవపత్రాలు బయోడేటా మరియు ఇతర జిరాక్స్ ప్రతులతో నిర్ణిత గడువు లోగ దంతాలపల్లి కేజీబీవీ స్కూల్ నందు ఇవ్వాలన్నారు. కాలపరిమితి ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్థులని ఎట్టి పరిస్థితు లలో స్వీకరించబడవు అని తెలిపారు.

# సామాన్యులపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం



**సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి**

**తొర్రూరు, విశాలజ్యోతి:** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన తర్వాత అన్ని రకాల ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపిందని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి విమర్శించారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విజయ సారధి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 ఏళ్ల కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ బాగు పడలేదన్నారు. అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని, కేంద్రంలో బలాన్ని పెంచుకోవడానికి ప్రధాని నరేంద్ర మోడీ పార్టీలను చేయుచున్నాడని విమర్శించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. హైవే రోడ్లలో నడిచే వాహనాలపై భారం వేస్తున్నారని, పన్నుల రూపంతో పాటు రోడ్లపై దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. దీంతో ఆర్థిక వ్యవస్థ ఉపకూలిపోయిందని, మత, కులం, దేవుళ్ళ పేరుతో బిజెపి రాజకీయం చేస్తుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పేదలు వేసుకున్న గుడిసెలను ఉల్చివేయడం సరికాదన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలో వందలాది ఎకరాలు ఆక్రమించుకున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక పాలనపై విశ్రాంత పోరాటాలు నిర్వహిస్తామన్నారు. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జూలై 5, 6, 7 తేదీలలో తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే భూషణ్నేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాస రావులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు ఓమా బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శులు ఘనపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్ కుమార్, పట్టణ కార్యదర్శిముద్రబోయినవెంకన్న,కోటగిరి కృష్ణలు పాల్గొన్నారు

## తెలంగాణ రాజ్యధికార పార్టీలోకి చేరికలు



**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తీన్మార్ మల్లన్న**

**హైదరాబాద్ , విశాలజ్యోతి:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలానికి చెందిన టిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాజ్యధికార పార్టీలో చేరారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బత్తుల కుమార స్వామి మరియు టీఆర్పీ రాష్ట్ర యువజన నాయకుడు కొమ్మినేని శరత్ పటేల్ ఆధ్వర్యంలోఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు దికొండ బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ దీకొండ బాలరాజ్ లకు అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ, తెలంగాణలోని మెజారిటీ వర్గాల ప్రజల హక్కుల సాధన, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశా రు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ లింగం యాదవ్, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో అక్రమ దందాపై చర్యలు తీసుకోవాలి

**పి.డి.ఎస్.యు.**
**తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ**

**మహబూబాబాద్ జిల్లా విశాలజ్యోతి:** ప్రయివేటు విద్యాసంస్థలు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు లెక్క చేయకుండా యదేచ్ఛగా విద్యాసంస్థలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్, టై, బెల్ట్ తదితర వస్తువులను తమ ఇష్టం వచ్చిన ఖరీదు నిర్ణయించుకొని అమ్ముతూ కేవలం పాఠ్యపు స్తకాల మీదనే లక్షల రూపాయల లాభాలను గడిస్తున్నారని,పాఠ్య పుస్తకాల వ్యాపారాన్ని నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు కమిషన్ల కక్కుర్తిలో మునిగి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యను కాపాడాలని మానిటరింగ్ చేసే అధికారులకు ప్రభుత్వం లక్షల రూపాయల జీతభత్యాలను ఇస్తుంటే వారు మాత్రం ప్రభుత్వ నియమాలను పాటించకుండా దొడ్డి దారిన ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలో జీవో




నెంబర్ 91 ప్రకారం పుస్తకాల వ్యాపారం చేయకూడదని ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని అధికారులకు,విద్యాసంస్థల యాజమాన్యాలకు మధ్య ఉన్న ఒప్పందం ఎలాంటిదో అర్థమవుతుందని ఇట్టి విషయాలపై ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. ఓ మధ్య తరగతి పేదవాడు సంపాదించే సంవత్సర ఆదాయంలో 40 శాతానికి పైగా స్కూల్ ఫీజులు, పాఠ్యపుస్తకాలకే కేటాయించాల్సిన దుస్థితి ఏర్పడిందని దీనితో వారి జీవన మనుగడే ప్రమాదంలో పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టాన్ని చేసి అమలు చేయాలని, పాఠ్యపుస్తకాల వ్యాపారం చేయకుండా అధికారులు అడ్డుకోవాలని లేనిపక్షంలోపి డి ఎస్ యు విద్యార్థి సంఘం ప్రవేట్ విద్యా సంస్థలలో ఉన్న పుస్తకాల గోడౌన్లకు జిల్లా కలెక్టర్లను రప్పించేందుకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రైవేటు విద్యాసంస్థల వ్యాపారాన్ని నియంత్రించే చట్టపరమైన చర్యలు చేపట్టాల్సి వస్తుందని వారు మండల,జిల్లా విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు.

# వానాకాలం రైతు బంధు వేస్తామని రేవంత్ మళ్లీ కొత్త డ్రామా



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ) వ్యవహారంపై విరుచుకుపడ్డారు. రైతు బంధు విషయంలో మరోసారి మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వానాకాలం రైతుబంధు వేస్తామని కొత్త డ్రామా మొదలుపెట్టారని విమర్శించారు. యాసంగి మీ తాత ఇస్తాడా? అంటూ చురకలు అంటించారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన రైతు బంధును సక్కగా ఇచ్చినా కూడా రూ.30 వేల కోట్లు ఇంకా తెలంగాణ రైతులకి బాకీ ఉన్నావని విమర్శించారు. తెలంగాణ రైతులు రేవంత్ రెడ్డి మోసాలను గమనించాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న సర్ కార్యక్రమం ముగిసిన తరువాత ఎన్నికలకు వెళ్లనున్న దృష్ట్యా వానాకాలం రైతు బంధు వేస్తామని నాటకాలాడుతున్నారని, వానాకాలం, యాసంగి కాలం ఇవ్వాల్సిన బాకీని ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి బ్యాంకును కూడా బ్లాక్ మెయిల్ చేసే మొనగాడని ఆరోపించారు.

# మానవత్వం చాటుకున్న సదాశివనగర్ పోలీసులు





**కామారెడ్డి జిల్లా, విశాలజ్యోతి:** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని ధర్మారావుపేట్ గ్రామ వీధుల్లో అర్ధరాత్రి చీకటిలో దారి తప్పిన ఓ తల్లికి ఆరాధన డయల్ 100 ద్వారా సదాశివ నగర్ పోలీసులకు చేరింది. వెంటనే స్పందించినవారు. ఆమెను ఆమె గమ్యస్థలానికి చేరువేశారు. మతిస్థిమితం సరిగా లేక సుమారు 60 ఏళ్ల వృద్ధురాలు అయోమయంగా తిరుగుతుందని సమాచారం పోలీసులకు అందింది నైట్ పెట్రోలింగ్ లో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ఇసాక్ రంజిత్ రెడ్డి ఒక క్షణం కూడా ఆలస్యం చేయలేదు. ఇది కేవలం ఒక ఫిర్యాదు కాకుండా. ఓ తల్లి ఆపదలో ఉందని గ్రహించినవారు వెంటనే అప్రమత్తమయ్యారు అక్కడికి చేరుకుని గాలించగా. ముఖంపై గాయాలతో. భయంతో వణికిపోతు కనిపించింది ఆ తల్లి. ఆమెను సదాశివ నగర్ గ్రామానికి చెందిన కుర్ర సావిత్రిగా పోలీసులు గుర్తించారు. గాయాలతో ఉన్న ఆ తల్లిని వెంటనే దగ్గరికి తీసుకుని ఓదార్చి. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. స్వయంగా దగ్గరుండి చికిత్స చేయించి ధైర్యం చెప్పారు. బాధ్యత అక్కడితో తీరిపోలేదని భావించిన ఆ పోలీసులు. సావిత్రి బంధువుల కోసం ఆరా తీశారు. ఎట్టికేలకు వారిని సంప్రదించి. పూర్తి వివరాలు చెప్పి. ఆమెను సురక్షితంగా వారి చెంతకు చేర్చారు. అర్ధరాత్రి వేళ. గాయాలతో. మాట సాయం చేసే దిక్కులేక ఒంటరిగా మిగిలిన ఆ వృద్ధురాలికి పోలీసులే కొడుకులై నిలిచారు.

# ఉపసర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ జిల్లా, విశాలజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల హక్కుల సాధనకై ఈ నెల 25న (రేపు) హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించ తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ దేవరుప్పుల మండల కేంద్రంలో బుధవారం మండల ఉపసర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జోగు అనిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉపసర్పంచులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ఉంటూ ప్రజాసేవ చేస్తున్న ఉపసర్పంచులకు, వార్డు సభ్యులకు కనీస గౌరవం, గుర్తింపు కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రభుత్వానికిముఖ్యడిమాండ్లు:**

ఉపసర్పంచులకు నెలకు కనీసం రూ. 5,000 గౌరవ వేతనం అందించాలి. వార్డు సభ్యులకు నెలకు రూ. 3,000 గౌరవ వేతనం చెల్లించాలి. ఉప సర్పంచుల అధికారాలను, చెక్ పవర్ హక్కులను యథావిధిగా కొనసాగించాలి. తమ న్యాయమైన డిమాండ్ల సాధన




కోసమే ఈ ధర్నా చౌక్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, మండలంలోని ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచుల ఫోరం నాయకులు, సభ్యులు భానోతు భాస్కర్, పులిపంపుల భాస్కర్, మెరుగు రమేష్, బానోతు హరి, అజ్మీరా బాలు, నక్క రేణుక, చంద్రగిరి సంపత్ మరియు మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఎల్బీనగర్ పరిధిలో దారుణం.. దివ్యాంగురాలి పై అత్యాచారం

**హైదరాబాద్, జూన్ 24:** నగరంలోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోరమైన ఘటన వెలుగుచూసింది. ఇంట్లో ఒంటరిగా ఉన్నదివ్యా ంగురాలిపై ఓ దుర్మార్గుడు అత్యాచారానికి ఒడిగట్టాడు. బాధితురాలికి మాట్లాడే, వినే శక్తి లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని ఈ దారు ణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మహిళ మెడ, చేతులకు స్వల్ప గాయాల య్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించా రు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఎల్బీనగర్ పోలీసులు రంగంలోకి దిగారు. బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాగా, నిందితుడిని పట్టుకునేం దుకు ఆ ప్రాంతంలోని సీసీటీవీ దృశ్యాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సీసీ ఫుటేజి ఆధారంగా దర్యాప్తును ముమ్మరం చేశామని, త్వరలోనే నిందితుడిని అదుపులోకి తీసుకుంటామని పోలీసులు



# మార్కెట్ కమిటీ నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యేలు

**జైనూర్, :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్( ) మండల కేంద్రంలో రూ.1.25 కోట్ల తో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, 12 సముదాయ భవనాలను ( జిల్లా కలెక్టర్ కె. హరిత( ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ (ప్రారంభించారు. అనంతరం ఈజీఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ కార్యాలయంతో పాటు 12 సముదాయ గదుల నిర్మాణం ద్వారా కమిటీకి ఆదాయం సమకూరుతుందని తెలిపారు. రైతులు వ్యవసాయ సాగులో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా అసలు రసీదులు తీసుకుని పంట కాలం ముగిసే వరకు భద్రపరచుకోవాలని సూచించారు.నకిలీ విత్తనాల నియంత్రణకు వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యేలు కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావు, వైస్ చైర్మన్ బానోత్ జైవంత్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకట్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామెడె అనిల్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్ రావు, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, తహసీల్దార్ ఆడ బిర్షవ్, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, ఇంతియాజులాల, ముందే సతీష్, మడవి భీమ్రావు, చిర్లే లక్ష్మణ్, మిశ్రమం అంబాజీరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు.



# రౌడీషీట్ లేకుంటే నేనూ లీడరే బల్దియా ఎన్నికలపైనే అందరి దృష్టి

**హైదరాబాద్:** డబ్బులకు ఇబ్బంది లేదు. లోకల్ పలుకుబడి ఉండటంతో రాజకీయంగా వెలిగిపోవాలని ఆశ పుడుతోంది. అయితే అడ్డంకులుగా వెంటా డుతున్న పాత కేసులు స్థానికంగా రౌడీషీటర్ అనే పేరుతో తీవ్రంగా వేధిస్తోంది. త్వరలోనే హైదరాబాద్‌లోని మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో బల్దియా ఎన్నికలనే ప్రచారంతో సీటు తెచ్చుకొని కార్పొరేటర్‌గా గెలవాలని ఎంతో మంది ఆశగా చూస్తున్నారు. పాత కేసులు, హిస్టరీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, రౌడీ షీటర్‌గా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కొందరు ఆ పేరును తొలగించుకునేందుకు నానాతంటాలు పడాల్సి వస్తోంది. పోలీసు అధికారులు, రాజకీయ నేతలను సంప్రదించి తమపై ఉన్న షీట్ ఎలాగైనా తొలగించేలా చూడాలని బేరసారాలు ఆడుతున్నట్లు పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. మరికొందరు రౌడీషీట్ తొలగించుకునేందుకు ఏకంగా కోర్టులనే ఆశ్రయిస్తున్నారు.ఇదిగో ఇలా : రాజేంద్రనగర్ పరిధిలో రియల్? ఎస్టేట్? వ్యాపారిగా ఓ వ్యక్తికి గుర్తింపు ఉంది. కుల, మత బేధాల్లేకుండా తనవద్దకు వచ్చిన వారికి ఫండ్స్ ఇస్తుంటాడు. ఎప్పటినుంచో ప్రజాప్రతినిధిగా గెలవాలని అతనికి ఎప్పటినుంచో కోరిక. కానీ ఆయనపై పోలీసు కేసులున్నాయి.




గతంలో జరిగిన పలు గొడవల్లో నేరుగా ప్రమేయం ఉండటంతో పండగలు, ఉత్సవాల సమయంలో పోలీసులు అతడిని బైండోవర్ చేస్తుంటారు. తనపై ఉన్న హిస్టరీ షీట్ తొలగించాలని ఇటీవల ఓ రాజకీయ నాయకుడిని ప్రాధేయపడుతున్నాడు.పాతబస్తీ పరిధిలో ఒక నాయకుడు నెల రోజుల నుంచి 20 మందిని వెంటేసుకుని తిరుగుతూ పోషిస్తున్నాడు. వారికి భోజనం, వాహనాలకు పెట్రోల్, డీజీల్ వంటివన్నీ సమకూరుస్తూ ఖర్చులు భరిస్తున్నాడు. అక్రమంగా డబ్బు వసూలు చేసి, సేవా కార్యక్రమాల ముసుగులో మోసాలకు పాల్పడిన ఘరానా మాయగాడు రెండు పార్టీలు తనకే కార్పొరేటర్‌గా పోటీ చేసే అవకాశం కల్పిస్తాయని లోకల్‌గా ప్రచారం చేసుకుంటున్నాడు.సికింద్రాబాద్ పరిధిలో ఒక వ్యాపారి తనపై ఉన్న పాత కేసు నుంచి బయట పడేయా లంటూ ఓ పోలీసు ఉన్నతాధికారిని ఆశ్రయించాడు.గోల్కొండ జోన్‌పరిధిలో ఓ చోటా నేత ఓటర్లను ఆకట్టుకునేందుకు 30 నుంచి 40 మందిని వెంటేసుకొని తిరుగుతున్నాడు. వీరి కోసం ఇంటి వద్ద ప్రత్యేకంగా కిచెన్? సైతం ఏర్పాటు చేశాడు. భోజనాలు వంటివన్నీ పెడుతున్నాడు.అప్పుడే బలాబలాల ప్రదర్శన : ఈ ఏడాది అక్టోబరు, నవంబరు నెలల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగొచ్చనే ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతోంది. దీంతో భాగ్యనగరంలోని పలువురు ఆశావహులు అప్రమత్తమయ్యారు. ముందుగానే తమ బలాబలాలు చాటుకునేందుకు స్థానికంగా యూత్‌ను దగ్గరకు చేరదీస్తున్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు కార్యక్రమాలకు పిలుపు లేకున్నా, అతిథులుగా వెళ్తున్నారని ఓ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కొత్తగా సోషల్ మీడియాలో ఖాతాలు తెరచి స్థానిక సమస్యలను విపరీతంగా పోస్ట్ చేస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల దృష్టిలో పడితే టికెట్ వస్తుందని, స్థానికులను ప్రసన్నం చేసుకుంటే కార్పొరేటర్?గా సునాయసకంగా గెలుస్తామనే ధీమాతో కొందరు చేస్తున్న ఆర్భాటం చర్చనీయాంశంగా మారింది. జీహెచ్ఎంసీ ఎన్నికలను అక్టోబరు, నవంబరు నెలలో నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. అందుకోసమే ఇటీవల నగరానికి నలువైపులా మెరుపు వేగంతో శంకుస్థాపనలు అభివృద్ధి పనులు చేశారనే చర్చ నడుస్తోంది.అక్టోబర్?లో ముగియనున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ : సర్ పేరుతో జరగనున్న ఓటరు సవరణ కార్యక్రమం అక్టోబరు రెండో వారంతో ముగియనుంది. దీంతో ఆ ఓటరు జాబితా ఆధారంగా అదే నెలలో కొత్తగా ఏర్పడిన డివిజన్లకు పోలింగ్ సెంటర్లను నిర్ణయిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన సర్వే రిపోర్టుల ఆధారంగా డివిజన్ల రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. ఆ రెండు ప్రక్రియలు పూర్తవగానే నవంబరులో ఎన్నికల ప్రకటన జారీ అవుతుందని ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక

# నక్కపల్లిలో బీసీ గురుకుల పాఠశాల మంజూరు

**అనకాపల్లి జిల్లా, జూన్ 24:** జిల్లాలోని నక్కలపల్లిలో మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. నక్కపల్లిలో ప్రత్యేక బీసీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని స్థానిక మత్స్యకారులు, బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వారి అభ్యర్థనను పరిశీలించిన ప్రభుత్వం పాఠశాల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించి పాఠశాల మంజూరు చేసినందుకు వారిద్దరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నక్కపల్లికి బీసీ గురుకుల పాఠశాల మంజూరు విషయంలో హోం మంత్రి అనిత ప్రత్యేకంగా కృషి చేశారు.



బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అనిత అన్నారు. గురుకుల పాఠశాల ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మత్స్యకార కుటుంబాల విద్యార్థుల విద్యాభివృద్ధికి గురుకుల అని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. బీసీ గురుకుల పాఠశాల మంజూరు కావడంతో పాయకరావుపేటప్రజలు, బీసీ సంఘాల నాయకులు, సంఘాల ప్రతినిధులు.. హోం మంత్రి వంగలపూడి అనితకు కృతజ్ఞతలు తెలిపారు.

# పరిశ్రమలో భద్రత లోపాలు చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం

**విశాఖపట్నం:** విశాఖపట్నం జిల్లాలో పారిశ్రామికీకరణ ఊపందుకుంది. అనేక కొత్త పరిశ్రమలు ఇక్కడ తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. అయితే ఈ పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలలో లోపాలు కార్మికులలో ఆందోళన కలిగిస్తున్నాయి. పరవాడ ఫార్మా సిటీ సమీపంలోని దక్షిణ్ ఎనర్జీలో మంగళవారం జరిగిన ప్రమాదం, పారిశ్రామిక భద్రతలోని ఈ లోపాలను ఎత్తి చూపుతోంది. ప్రమాదాలు జరిగినప్పుడు అధికార యంత్రాంగం హడావిడిగా స్పందించి, ఆ తర్వాత నిష్క్రియాత్మకంగా ఉండటం సర్వసాధారణమైపోయింది. ఈ నిర్లక్ష్యమే ప్రమాదాలు పదేపదే జరగడానికి కారణం. జిల్లాలోని పరిశ్రమలలో అధికభాగం రసాయన కంపెనీలే : స్క్రాప్ ప్రాసెసింగ్ – ప్లాస్టిక్ తయారీలో నిమగ్నమైన యూనిట్లు కూడా ఉన్నాయి. ఈ సౌకర్యాలలో తరచుగా జరిగే ప్రమాదాలు కార్మికులను చుట్టుపక్కల గ్రామ నివాసితులను భయాందోళనలో ముంచెత్తాయి. ముఖ్యంగా ప్రమాదకరమైన, మండే రసాయనాలను నిర్వహించే పరిశ్రమలు కార్మికులకు అధిక నాణ్యత గల, రసాయన



నిరోధక భద్రతా సూట్లు, ఆక్సిజన్ మాస్కలను అందించాలి. అయినప్పటికీ, ఈ పరిశ్రమలలో అటువంటి పరికరాలు ఎక్కడా కనిపించవు. ఫలితంగా ప్రమాదకరమైన వాయువులు లీక్ అయినప్పుడు లేదా మంటలు చెలరేగినప్పుడు, అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారు. నిబంధనలను పాటించడంలో వైఫల్యం : పరిశ్రమలలోని కార్యాచరణ లోపాలే ఈ ప్రమాదాలకు మూల కారణం. ప్రతి ప్లాంట్ వివిధ కార్యాచరణ అవసరాల కోసం రియాక్టర్లను ఉపయోగిస్తుంది. రియాక్టర్లలో రసాయన చర్యల వలన ఉష్ణోగ్రతలు – పీడనాలు సురక్షిత పరిమితులను మించి, పేలుడు ప్రమాదం ఏర్పడినప్పుడు, విష వాయువులను సేఫ్టీ వాల్వ్‌ల ద్వారా డంప్ ట్యాంకులలోకి విడుదల చేసేందుకు వ్యవస్థలు ఏర్పాటు చేశారు. కంపెనీ ఉద్యోగులు ఈ వాల్వ్‌ల పనితీరును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. నామమాత్రంగానే నిర్వహిస్తున్న పరీక్షలు : ధృవీకరణ పొందడానికి, గుర్తింపు పొందిన ఏజెన్సీ ద్వారా ప్రతి ఆరు నెలలకు ఒకసారి తనిఖీలు నిర్వహించాలని నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. అప్పుడప్పుడు, ఈ పరీక్షలు పరిశ్రమల శాఖ అధికారుల సమక్షంలో నిర్వహిస్తారు. అయితే కొన్ని ఫార్మాస్యూటికల్ కంపెనీల యాజమాన్యాలు ఈ కీలకమైన పరీక్షలను కేవలం నామమాత్రంగానే నిర్వహిస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. పాత రియాక్టర్ల వాడకం, యంత్రాల దగ్గర వెల్డింగ్ లేదా సోల్డరింగ్ చేయడం, పరికరాలు, వాల్వ్‌లను పర్యవేక్షించకపోవడం, సిబ్బందికి భద్రతా పరికరాలు అందించడంలో వైఫల్యం, నైపుణ్యం లేని కార్మికులను నియమించడం, సరిపోని భద్రతా తనిఖీలు, సరిపడని రసాయనాలను దగ్గరలో నిల్వ చేయడం వంటి కారణాల వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. భద్రతా తనిఖీలు నిర్వహించాలి : ప్రమాదాలు జరిగిన తర్వాత, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా, కంపెనీల భద్రతా తనిఖీలను నిర్వహించడానికి ఉన్నత స్థాయి నిపుణుల కమిటీలను నియమిస్తారు. ఈ తనిఖీలు తరచుగా వివిధ కార్యాచరణ లోపాలను వెల్లడిస్తాయి. భద్రతా కమిటీలు తక్షణమే చేపట్టాల్సిన సరిదిద్దే చర్యలు దీర్ఘకాలిక నివారణ చర్యలను వివరిస్తూ సిఫార్సులు చేస్తాయి. అయితే, ఈ సిఫార్సులు వాస్తవంగా అమలు అవుతున్నాయో లేదో పర్యవేక్షించడంలో నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కనీస చర్యలు కూడా తీసుకోవడం లేదు. పరవాడలోని 'దక్షిణ్ ఎనర్జీ'లో ఇటీవల జరిగిన ప్రమాదంపై స్పందిస్తూ, అన్ని పరిశ్రమలలోనూ తప్పనిసరిగా భద్రతా తనిఖీలు (ఝటవ్ఎ ఖబఒఉం) నిర్వహించాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.

# క్రీడా రంగం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

**అమరావతి, జూన్ 24:** ఆంధ్రప్రదేశ్‌లో క్రీడా రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని యువజన సర్వీసులు, క్రీడలు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో తాను నిర్వహిస్తున్న శాఖల్లోని రెండేళ్ల ప్రగతిని విలేకర్ల సమావేశంలో ఆయన వివరించారు. 'క్రీడా శాఖని అత్యున్నత స్థాయికి కూటమి ప్రభుత్వం తీసుకెళ్తుంది. క్రీడాకారులకు అన్ని కార్యక్రమాల్లో ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. విజయనగరం లో స్టేడియంతోపాటు ఇండోర్ స్పోర్ట్స్ హాల్‌ని రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించాం. తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ని రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించాం. ఖేలో ఇండియా పథకంతో ప్రభుత్వం క్రీడా మౌలిక వసతులు పూర్తి చేస్తుంది. విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో అథ్లెటిక్స్ ట్రాక్స్ అందుబాటులోకి వచ్చాయి'.'2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో క్రీడల ప్రోత్సాహానికి భారీగా నిధుల కేటాయింపులు



చేశాం. అంతర్జాతీయ క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాల పంపిణీ చేశాం. 399 మంది క్రీడాకారులకు రూ.14.58 కోట్ల ప్రోత్సాహకాలు అందించాం. 618 మంది క్రీడాకారులకు రూ.7.72 కోట్ల నగదు బహుమతులుగా ఇచ్చాం. 2024-25లో 1,226 మంది, 2025-26లో 615 మంది క్రీడాకారుల.. స్పోర్ట్స్ కోటాలో ప్రయోజనం పొందారు. ఎంబీబీఎస్, బీడీఎస్, ఆర్జీయూకేటీ, ఈఏపీసెట్, ఈసీఈటీ కోర్సుల్లో క్రీడా కోటా అమలు చేస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు రిజర్వేషన్ 2 నుంచి 3 శాతానికి పెంచాం'.'2024-25లో 204 మందికి క్రీడా రిజర్వేషన్‌తో ఉద్యోగాలు పొందారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4, డీఎస్సీ – 2025లో క్రీడాకారులకు ప్రయోజనం కలిగింది. ఫిట్ ఇండియా కార్యక్రమాల ద్వారా గ్రామీణ స్థాయిలో క్రీడలకు ఊతం ఇస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 31 క్రీడా విభాగాల్లో శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. 2026 నాటికి 1,393 శిక్షణ శిబిరాల ఏర్పాటు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. 49 వేల మందికి పైగా క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నాం'.'స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఆధ్వర్యంలో డిజిటల్ సేవల విస్తరణ కార్యక్రమం జరుగుతుంది. స్పోర్ట్స్ డేటా మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలు చేస్తున్నాం. క్రీడా యాప్, ఆన్‌లైన్ పోర్టల్ సేవలు అందుబాటులోకి తెచ్చాం. బీచ్ స్పోర్ట్స్, వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. 26 జిల్లాల్లో శాప్ క్రీడా స్టేడియాల నిర్వహణతో పాటు 365 క్రీడా కార్యక్రమాల నిర్వహణ చేపట్టాం' అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వివరించారు'.'ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో మెడల్స్ సాధించిన క్రీడాకారులకి వందలాది మంది టీచర్స్ ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. మెగా డీఎస్సీలో ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలకు అర్థం పర్థం లేదు. ప్రతిపక్షాలు ఇప్పటికైనా రాద్ధాంతం ఆపాలి. ఇలా చేస్తే టీచర్ ఉద్యోగాలు పొందిన 16 వేల కుటుంబాలను మీరు అవమానించడమే అవుతుంది. ఆడుదాం ఆంధ్రా విషయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం.. తప్పులను వెలికి తీస్తామన్నారు'.'దీనికి సంబంధించి ఎంక్వైరీ వేశాం... ఈ వ్యవహారంలో వైసీపీ వాళ్లు ఎక్కువగా స్పందిస్తున్నారు. ఎవరయితే ఈ కేసులో ఉన్నారో వారే భయంతో మాట్లాడుతున్నారు. డీఎస్సీలో 382 పోస్టులు క్రీడాకారులకు ఇచ్చారు. 420 పోస్టులు ఉంటే అర్హత ఉన్న మేరకే పోస్టులు భర్తీ చేశాం. తప్పు జరిగి ఉంటే మొత్తం పోస్టులు భర్తీ అయ్యేవని' మంత్రి రాంప్రసాద్ రెడ్డి వివరించారు.

# పూర్తి కావొచ్చిన మదనపల్లె ఫైల్స్ దగ్ధం కేసు.. త్వరలో నిందితులపై చర్యలు

**తిరుపతి, జూన్ 24:** మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం కేసులో సీఐడీ దర్యాప్తు పూర్తి కావొచ్చిందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. త్వరలో బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. బుధ వారం తిరుపతి సమీపంలోని తిరుచానూరులో నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూముల రీ సర్వే 2.0 త్వరలో ప్రారంభమవుతుందని అన్నారు. వివాదంలో ఉన్న భూములను పరిష్కరిస్తామని ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఏడాది కిందట జరిగిన దామినేడు భూ వ్యవహారాన్ని ఉద్దేశపూర్వకంగానే తెరపైకి తెచ్చారని విమర్శించారు. తిరుపతిలో జరిగిన కూటమి సభ సక్సెస్ కావడంతో తనపై ఆరోపణలు చేస్తున్నారని వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. చంద్రగిరి ఎమ్మెల్యే నాని, తాను



ఇలాంటి ఆరోపణలకు భయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. భూములు కొనుగోలు చేసిన వ్యక్తికి.. తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తమపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై కేసులు పెట్టామని వివరించారు. ఏ ఇద్దరు కలిసి ఉండడం వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఇష్టం ఉండదని చెప్పారు. వైఎస్ జగన్ స్పైడర్ సినిమాలో సైకో విలన్‌లాగా ప్రవర్తిస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. కులాల మధ్య చిచ్చు పెట్టడమే గొడ్డలి పార్టీ లక్ష్యమని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# నేషనల్ రేర్ డిసీజెస్ పాలసీ అమలుకు పటిష్ఠ చర్యలు



**విజయవాడ, జూన్ 24:** ఏపీలో 'నేషనల్ రేర్ డిసీజెస్ పాలసీ' సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆర్థిక స్థోమత లేకపోయినా, వ్యాధి అరుదైనదైనా ప్రతి రోగికీ వైద్యం అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. అరుదైన వ్యాధులను ముందే గుర్తించేందుకు రాష్ట్రంలో 'యూనివర్సల్ నియోనాటల్ స్క్రీనింగ్' ప్రారంభించినట్లు తెలిపారు. ప్రత్యేక వైద్యం, పరిశోధనల కోసం ఏపీలో మూడు 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' కేంద్రాలను గుర్తించామని.. విశాఖ ), విజయవాడ తిరుపతిలో 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరిశోధనల కోసం , నిధుల వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని డీఎమ్‌ఈ అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర జాబితాలో లేని 'హంటింగ్‌టన్స్ వ్యాధి'పై కూడా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ?పాలసీ అమలులో కేరళ వంటి రాష్ట్రాల ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.? బాధితుల ఆర్థిక భరోసా కోసం ప్రత్యేక నిధుల ఏర్పాటు అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# మీరు బాగా చదివితేనే సీఎం నాకు మంచి మార్కులేస్తారు

**కృష్ణా జిల్లా :** అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల తరగతి గదులను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. 'పీ4' విధానంలో దాతల సహకారంతో సుమారు రూ.1.4 కోట్ల వ్యయంతో కార్పొరేట్ స్థాయిలో ఈ ఆధునిక క్లాస్‌రూమ్‌లను నిర్మించారు. భవనాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి లోకేశ్ విద్యార్థులతో ముచ్చటించి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రభుత్వ బడులను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్ది, రాబోయే రోజుల్లో 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' సాధించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ బడుల్లో ప్రతిభావంతులైన విద్యార్థుల చిత్రాలతో పత్రికల్లో ప్రకటనలు ఇచ్చామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఉపాధ్యాయులు బోధనపైనే శ్రద్ధ పెట్టాలని, సమస్యలుంటే 'లీప్ యాప్' ద్వారా నేరుగా తనకే తెలియజేయాలన్నారు. ఉపాధ్యాయులు ఎంఈఓ, డీఈఓల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. వచ్చే నెల 16, 17, 18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా 'పేరెంట్-టీచర్ మీటింగ్' నిర్వహిస్తామన్నారు. అందరి సమిష్టి కృషితో



'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' సాధిద్దామని లోకేశ్ పిలుపునిచ్చారు. నా భవిష్యత్తు మీపైనే ఆధారపడి ఉంది: "మీరు బాగా చదివితేనే సీఎం నాకు మంచి మార్కులేస్తారు, నా భవిష్యత్తు మీపైనే ఆధారపడి ఉంది" అని మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో చమత్కరించారు. కొక్కిలిగడ్డ జడ్పీ హైస్కూల్ నూతన భవనాల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులంతా కష్టపడి చదివి పాస్ పర్సంటేజి పెంచాలని లోకేశ్ అన్నారు. విద్యార్థులకు త్వరలోనే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్లు, బూట్లు అందజేస్తామన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించేందుకు 'లీప్ యాప్' రూపొందించామని, అందులోని కంటెంట్ వీడియోలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడులు: ప్రభుత్వ వంద రోజుల ప్రణాళికతో బడుల్లో మంచి ఫలితాలొస్తున్నాయని కొక్కిలిగడ్డ ఉపాధ్యాయులు మంత్రి లోకేశ్‌కు వివరించారు. మెగా డీఎస్సీని 155 రోజుల్లోనే పారదర్శకంగా పూర్తి చేసినందుకు ఉపాధ్యాయురాలు మనీష మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. వసతులు పెరగడంతో ప్రైవేటు పాఠశాలల నుంచి కొత్తగా 39 మంది చేరారని టీచర్ షర్మిల చెప్పగా, ఉపాధ్యాయులను మంత్రి అభినందించారు. త్వరలోనే పాఠశాలలో పాల్ ల్యాబ్, క్లిక్కర్ టెక్నాలజీ అందుబాటులోకి తెస్తామని లోకేశ్ తెలిపారు. మోపిదేవి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న లోకేశ్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మోపిదేవి శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి అధికారులు, వేదపండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ నాగపుట్ట వద్ద పాలుపోసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు మంత్రిని సత్కరించి స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ వల్లభనేని బాలశౌరి, స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఎంతోమంది పేదలకు అండగా నిలుస్తోంది: క్యాన్సర్ బాధితులకు బసవతారకం ఆసుపత్రి భరోసాగా నిలిచిందని మంత్రి నారా లోకేశ్? అన్నారు. మోపిదేవి మండలం కొక్కిలగడ్డలో జడ్పీ స్కూల్ ప్రారంభించిన అనంతరం కొల్లి దమయంతి(60) అనే మహిళ మంత్రిని కలిశారు. బసవతారకంలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించి తన ప్రాణాలు నిలిపారని లోకేశ్? ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బాలయ్య మావయ్య ఆధ్వర్యంలో బసవతారకం ఆసుపత్రి ఎంతోమంది పేదలకు అండగా నిలుస్తోందని లోకేశ్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ అనంతబాబు 'ఇంటి భోజనం' పిటిషన్‌కు బ్రేక్

**రాజమహేంద్రవరం :** తన మాజీ డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం దారుణ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైఎ స్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబు విచారణ కొన సాగుతోంది. జైలులో తనకు ఇంటి నుంచి భోజనం తెప్పించుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన కోర్టును కోరారు. అలాగే జైలులో కొన్ని ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై రాజమహేంద్రవరంలోని ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జస్టిస్ గంధం సునీత విచారణ చేపట్టారు. విచారణ నిమిత్తం అనంతబాబును పోలీసులు కట్టుదిట్టమైన భద్రత మధ్య న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. ఈ కేసుకు సంబంధించిన తాజా పరిణామాలు, కోర్టులో జరిగిన వాదనల వివరాలు



ఇలా ఉన్నాయి. వైద్య నివేదికల్లో లోపం : అనంతబాబు ఆరోగ్య పరిస్థితిపై నివేదికలు ఇవ్వాలని గతంలో కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు జైలు అధికారులు అనంతబాబుకు పలు వైద్య పరీక్షలు చేయించారు. రాజమహేంద్రవరం, కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఈ పరీక్షలు జరిగాయి. తాజాగా ఆ రిపోర్టులను అధికారులు న్యాయస్థానానికి సమర్పించారు. న్యాయమూర్తి జస్టిస్ గంధం సునీత ఈ నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులు కేవలం వెన్నుపూస, మెడకు సంబంధించిన వైద్య నివేదికలను మాత్రమే ఇచ్చారు. గ్యాస్ట్రిక్ రిపోర్ట్ ఏదీ : అనంతబాబుకు గ్యాస్ట్రిక్ సమస్య కూడా ఉందని గతంలో చెప్పారు. కానీ, దానికి సంబంధించిన నివేదికను అధికారులు కోర్టుకు సమర్పించలేదు. దీనిపై న్యాయమూర్తి ప్రశ్నించగా అధికారులు బదులిచ్చారు. కాకినాడ, రాజమహేంద్రవరం ఆస్పత్రుల్లో 'గ్యాస్ట్రో ఎంట్రాలజి' నిపుణులు అందుబాటులో లేరని చెప్పారు. వైద్యులు లేకపోవడం వల్లే గ్యాస్ట్రిక్ పరీక్షలు జరపలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కోర్టు, వెంటనే గ్యాస్ట్రో ఎంట్రాలజీ నిపుణుడితో వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించింది. ఆ నివేదికను వీలైనంత త్వరగా న్యాయస్థానానికి సమర్పించాలని స్పష్టం చేసింది. గ్యాస్ట్రిక్ రిపోర్ట్ వచ్చిన తర్వాతే ఇంటి భోజనం, ఇతర సదుపాయాలపై నిర్ణయం తీసుకుంటామని న్యాయమూర్తి చెప్పారు. బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు : మరోవైపు సాక్షులను బెదిరించిన వ్యవహారంలోనూ అనంతబాబుపై కేసు నమోదైంది. ఈ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ అనంతబాబు మరో పిటిషన్ వేశారు.

# కాపులను వైసీపీ వినియోగించుకుంది.

**రాజమండ్రి, జూన్ 24:** ఏపీలోని కాపులు ఆత్మపరిశీలన చేసుకోవాలని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. కాపులను పావులుగా వినియోగించుకోవాలని వైసీపీ చూస్తోందని విమర్శించారు. బొత్స సత్యనారాయణకు వైసీపీలో విలువ లేకుండా చేశారని అన్నారు. బొత్స మంత్రిగా ఉన్నప్పుడు విజయనగరంలో ఆయన మేనల్లుడు శ్రీనివాస్‌ను దింపారన్నారు. శ్రీనివాస్‌ను



విజయసాయిరెడ్డి ఎంకరేజ్ చేశారని చెప్పారు. కాపులను వైసీపీ వినియోగించుకుందని... గౌరవించలేదని విమర్శించారు. కాపులకు రిజర్వేషన్ ఇవ్వబోమని జగన్ చెప్పడం సరికాదని సోము వీర్రాజు అన్నారు. జగన్ హయాంలో కాపులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. సమావేశాలు పెట్టి కాపులను రెచ్చగొట్టడం సరికాదన్నారు. కాపులని చెప్పటానికి ఎవరూ భయపడక్కరలేదని అన్నారు. టీడీపీ సముచిత స్థానం ఇస్తోందని సోమువీర్రాజు స్పష్టం చేశారు.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.

# మహారాష్ట్రలో భారీ వర్షాలు- విరిగిపడిన కొండచరియలు కూలిన చెట్లు

**మహారాష్ట్ర:**మహారాష్ట్రలోని ముంబయి, థానే, పాల్ఘర్ జిల్లాల్లో గత 24 గంటలుగా కురుస్తున్న భారీ వర్షాలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా ప్రముఖ పర్యాటక ప్రాంతమైన మాల్షేజ్ ఘాట్‌లో స్వల్ప కొండచరియలు విరిగిపడగా, జిల్లాలో పలు చోట్ల చెట్లు కూలిపోయాయి. ఇదిలా ఉండగా ముంబయి, తానే, రాయ్‌గఢ్, పాల్ఘర్, సింధుదుర్గ్ జిల్లాలోలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.







మల్షేజ్ ఘాట్‌లో కొండచరియలుథానే జిల్లా రెసిడెంట్ డిప్యూటీ కలెక్టర్ సందీప్ మానే తెలిపిన వివరాల ప్రకారం, మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల మధ్య మల్షేజ్ ఘాట్‌లోని 'వాష్ పాయింట్', 'అంబ్రెల్లా పాయింట్' మధ్య కొండచరియలు విరిగిపడ్డాయి. ఘటన సమాచారం అందుకున్న వెంటనే అధికారులు భూమి తవ్వే యంత్రాలను ఘటనాస్థలికి తరలించారు. కొద్దిసేపట్లోనే శిథిలాలను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు.గత 24 గంటల్లో థానే జిల్లాలో మొత్తం 27 ఫిర్యాదులు నమోదయ్యాయని ప్రాంతీయ విపత్తు నిర్వహణ విభాగం (ఆర్‌డీఎంసీ) చీఫ్ యాసిన్ తడ్వీ వెల్లడించారు. వీటిలో 18 చెట్లు లేదా చెట్ల కొమ్మలు కూలిపోవడానికి సంబంధించినవి కాగా, మరో నాలుగు అగ్నిప్రమాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. బుధవారం ఉదయం థానే నగరంలోని చారాయ్ ప్రాంతంలో ఒక భారీ చెట్టు రహదారి పక్కన నిలిపి ఉంచిన రెండు కార్లపై కూలిపోయింది. దీంతో రెండు వాహనాలు దెబ్బతిన్నాయి. చెట్టు కూలిన ఘటనలో ఎవరూ గాయపడకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే విపత్తు నిర్వహణ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని చెట్టును తొలగించే పనులు చేపట్టారు. బుధవారం ఉదయం 8.30 గంటలతో ముగిసిన 24 గంటల్లో థానే నగరంలో 77.97 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ముంబయిలో భారీ వర్షంమంగళవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఎడతెరపి లేకునుంచి తెల్లవారుజాము వరకు ఎడతెరపి ఒడా కురిసిన వర్షానికి నగరంతో పాటు నవీ ముంబయిలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. కోపర్ ఖైరానే-గన్‌సోలి స్టేషన్ల మధ్య రైలు పట్టాల కింద మట్టి కొట్టుకపోవడంతో రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. ప్రస్తుతం అక్కడ ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. దాదర్ స్టేషన్‌లో రైలు పట్టాలపై నీరు నిలిచింది. విక్రోలి వెస్ట్‌లో రిటైయినింగ్ వాల్ కూలిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అనేక చోట్ల రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వరద నీరు భారీగా చేరడంతో అంధేరీలోని అండర్‌పాస్‌లో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నుంచి తెల్లవారుజాము వరకు ఎడతెరపి నిలిపివేశారు. నవీ ముంబయిలోని భాజీ మార్కెట్‌లోకి నీరు చేరడంతో నిత్యావసర వస్తువుల రవాణాకు అంతరాయం ఏర్పడింది. గత 24 గంటల్లో 300 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ వెల్లడించింది.మహారాష్ట్రలో రానున్న రోజుల్లో మరింత వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో థానే, పాల్ఘర్ జిల్లాల యంత్రాంగం అప్రమత్తమైంది. కొండచరియలు విరిగిపడే ప్రాంతాలు, చెట్లు కూలే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ఖమేనీ అంత్యక్రియలకు ప్రధాని మోదీకి ఆహ్వానం.





**న్యూ ఢిల్లీ :** ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాలని భార త ప్రధాని మోదీ () ని ఇరాన్ ఆహ్వానిం చారు. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు పెజెష్కి యాన్ స్వయంగా లేఖ రాశారు. మరి దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తిక రంగా మారింది. భారత్ ఇప్పటివరకు ఇరాన్-అమెరికా ఉద్రిక్తతల విషయంలో శాంతి, చర్చల ద్వారానే పరిష్కారం కావాలని తన వైఖరిని చెబుతూ వస్తోంది.ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు జూలై 4న ప్రారంభం కానున్నాయి. పలు దశల్లో జరిగే నివాళి కార్యక్రమాల అనంతరం జూలై 9న ఆయన స్వస్థలమైన మష్హాద్‌లో ఖననం చేయనున్నారు. టెహ్రాన్, ఖోమ్ నగరాల్లో కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫిబ్రవరిలో జరిగిన అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 86 ఏళ్ల ఖమేనీ మరణించినట్లు ఇరాన్ ప్రకటించింది.దాదాపు 36 ఏళ్ల పాటు ఆయన ఇరాన్‌కు సుప్రీం లీడర్‌గా సేవలందించారు. అంత్యక్రియలకు కోట్ల సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని ఇరాన్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తరఫున కూడా ప్రతినిధి బృందం హాజరుకానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఇరాన్ అధ్యక్షుడు తనను కూడా ఆహ్వానించారని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు.

# రిజర్వేషన్‌ను అంతం చేయడమే బీజేపీ రియల్ టార్గెట్

**న్యూఢిల్లీ:** లోక్‌సభలో మూడవ వంతు మెజారిటీ కోసం బీజేపీ ప్రయత్నిస్తుందని, దాంతో రిజర్వేషన్లను అంతం చేయాలని ఆ పార్టీ చూస్తున్నట్లు కాంగ్రెస్ నేత జయరాం రమేశ్ ఆరోపించారు. మూడో వంతు మెజారిటీ రాగానే రాజ్యాంగ సవరణ చేపట్టి రిజర్వేషన్ ప్రక్రియను పూర్తిగా ఎత్తివేయాలని చూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ తొలుత మహిళా రిజర్వేషన్ బిల్లు నెపంతో డీలిమిటేషన్ బిల్లును తెచ్చిందని, దాని ముఖ్య ఉద్దేశం రిజర్వేషన్‌ను అంతం చేయడమే అవుతుందన్నారు. ఒకవేళ మహిళ రిజర్వేషన్ పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంటే, అప్పుడు నారీ శక్తి వందన్ అభియాన్ బిల్లును ప్రస్తుత లోక్‌సభ సామర్థ్యంతో అమలు చేయాలని జయ రాం రమేశ్ డిమాండ్ చేశారు.టీఎంసీ, శివసేన యూబీటీ చీలకలో కేంద్ర మంత్రి అమిత్ షా జోక్యం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. బీజేపీకి 400 సీట్ల రావాలన్న కాంక్ష ఉందని, దాని కోసం రాజ్యాంగాన్ని సవరణ చేసి, రిజర్వేషన్‌ను అంతం చేయాలని చూస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నేత తెలిపారు. ఏప్రిల్ 17వ తేదీన లోక్‌సభలో డీలిమిటేషన్ బిల్లులు పాస్ కాకపోవడం వల్లే పార్టీ ఫిరాయిం పులకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. బుల్డోజ్ చేసైనా డీలిమిటేషన్ బిల్లును ఆమోదించాలని మంత్రి షా ప్రయత్నించారని, కానీ ఆయన విఫలమైనట్లు రమేశ్ తెలిపారు. ఆ రోజు జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకోవాలని షా విభిన్న రాజనీతికి పాల్పడుతున్నట్లు తెలిపారు. లోక్‌సభలో మూడో వంతు మెజారిటీ కోసం టీఎంసీ, శివసేనలో చీలిక తెచ్చారన్నారు.



# 'జమ్ముకశ్మీర్ ఎప్పటికీ మా అంతర్గత వ్యవహారమే' ఐరాసలో పాక్‌కు భారత్ గట్టి కౌంటర్

**జమ్ముకశ్మీర్ :** ఐక్యరాజ్యసమితి భద్రతామండలి (యూఎన్‌ఎస్‌సీ)లో జమ్ముకశ్మీర్ అంశంపై పాకిస్థాన్ చేసిన వ్యాఖ్యలకు భారత్ గట్టి సమాధానం ఇచ్చింది. జమ్ముకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతం పూర్తిగా భారతదేశ అంతర్గత వ్యవహారమని, ఈ విషయంలో ఎలాంటి సందేహానికీ తావులేదని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని స్పష్టం చేశారు. యూఎన్ఎస్‌సీ అరియా-ఫార్ములా సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.జమ్ముకశ్మీర్ అంశంపై భారత్ ఎప్పటినుంచో ఒకే విధమైన వైఖరిని పాటిస్తోందని హరీశ్ పర్వతనేని అన్నారు. జమ్ముకశ్మీర్ ఎప్పటికీ భారత్ అంతర్గత అంశమేనని పునరుద్ఘాటించారు. గతంలో ఎలా ఉందో, ప్రస్తుతం కూడా అలాగే ఉందని, భవిష్యత్తులోనూ అదే కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమావేశానికి సహ-అధ్యక్షత వహిస్తున్న దేశం తటస్థంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఈ వేదికను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడానికి ప్రయత్నించడం ఆశ్చర్యకరమని హరీశ్ పర్వతనేని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ప్రతినిధి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని ఆయన విమర్శించారు. భారత్ గతంలోనూ ఇదే విధంగా జమ్ముకశ్మీర్ తన అంతర్గత అంశమని, దానిపై మూడో దేశం జోక్యం అవసరం లేదని స్పష్టంగా చెబుతూ వస్తోంది.ఐరాస చార్టర్‌పై భారత్ వివరణసమావేశంలో ప్రధాన చర్చగా ఉన్న అంశంపై కూడా భారత ప్రతినిధి వివరణ ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి చార్టర్‌లోని చాప్టర్-6, చాప్టర్-7 మధ్య స్పష్టమైన తేడా ఉందని ఆయన వివరించారు. చాప్టర్-7 కింద శాంతికి ముప్పు, యుద్ధ పరిస్థితులు లేదా దాడులు జరిగినప్పుడు భద్రతా మండలి ప్రత్యక్ష చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ చర్యలు అమలు కాకపోతే పరిస్థితులు మరింత తీవ్రతరం కావచ్చని హెచ్చరిం చారు. అదే సమయంలో చాప్టర్-6 కింద శాంతియుత పరిష్కారా నికి సంబంధించిన మార్గాలు ఉంటాయని తెలిపారు. చర్చలు, విచారణలు, మధ్యవర్తిత్వం, సయోధ్య, మధ్యస్థ తీర్పు వంటి మార్గాలను ఇందులో ఉపయోగి ంచవచ్చని చెప్పారు.మధ్యవర్తిత్వ వ్యవస్థలపై పునఃసమీక్ష అవసరంచాప్టర్-6 కింద అమలు చేసే మధ్యవర్తిత్వ విధానాలు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉండాలని భారత్? ప్రతినిధి పర్వతనేని హరీశ్ అభిప్రాయపడ్డారు. ఒకసారి రూపొందించిన విధానాలు శాశ్వతంగా కొనసాగుతాయని భావించడం సరైనది కాదని వ్యాఖ్యానించారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న సమస్యలు, ఉదాహరణకు పాలస్తీనా అంశం, కాలానుగుణంగా మారిన మధ్యవర్తిత్వ వ్యవస్థలకు ఉదాహరణగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. పాలస్తీనా సమస్యను ఉదాహరణగా ప్రస్తావించారు. పాలస్తీనా అంశంలో కాలానుగుణంగా మధ్యవర్తిత్వ విధానాలు మారుతూ వచ్చాయని, పరిస్థితులకు అనుగుణంగా కొత్త చర్చా ప్రక్రియలు అమల్లోకి వచ్చాయని పేర్కొన్నారు. అందువల్ల ఐరాస వ్యవస్థలో ఉన్న పాత విధానాలను సమీక్షించడం అవసరమని తెలిపారు. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ తీర్మానాల అమలును మెరుగుపరచడానికి చేపడుతున్న యూఎన్80 కార్యక్రమం తరహాలోనే భద్రతా మండలి తీర్మానాలపై కూడా సమీక్ష అవసరమని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో భద్రతా మండలి నిర్మాణం, విధానాల్లోనూ మార్పులు అవసరమని తెలిపారు. భద్రతా మండలిని విస్తరించి శాశ్వత సభ్యత్వాన్ని భారత్‌కు ఇవ్వాలని ఢిల్లీ ఎప్పటి నుంచో కోరుతోంది. ప్రస్తుత 15 సభ్యుల వ్యవస్థ ప్రపంచ వాస్తవాలకు అనుగుణంగా లేదని భారత్ వాదిస్తోంది. భారత్ అభ్యర్థనకు జర్మనీ, జపాన్, బ్రెజిల్ వంటి జీ4 దేశాలతో పాటు మరికొన్ని యూరోపియన్ దేశాల మద్దతు కూడా పెరుగుతోంది. ప్రస్తుతం యూఎన్ఎస్-సీలోచైనా, ఫ్రాన్స్, రష్యా, బ్రిటన్, అమెరికా శాశ్వత సభ్యులుగా ఉండగా, భారత్ సహా 10 దేశాలు సభ్యులుగా మారుతూ ఉంటాయి.




# పాక్ డ్రోన్లకు భారత్ కౌంటర్- అవి ఎక్కడి నుంచి వచ్చాయో అక్కడికి వెళ్లి పేలిపోయేలా వ్యవస్థ అభివృది

**న్యూఢిల్లీ:**ఆధునిక ప్రపంచంలో యుద్ధ తంత్రం మా రింది. వార్‌లో డ్రోన్ల ప్రాధాన్యత పెరిగింది. ఇటీవల కాలంలో జరిగిన రష్యా-ఉక్రెయిన్, ఇరాన్- అమెరికా, ఆర్మేనియా-అజర్‌బైజాన్ యుద్ధాల్లో డ్రోన్లు ఎలాంటి పాత్ర పోషించాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు ఆ డ్రోన్ల మెప్పు భారత్‌కు పొంచి ఉన్నట్లు కనిపిస్తోంది. జమ్ముకశ్మీర్, పంజాబ్ సరిహద్దుల్లో మారుతున్న భద్రతా సమీకరణాలు భారత్‌ను కలవరపెడుతున్నాయి. జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ), అంతర్జాతీయ సరిహద్దు వెంబడి నిఘా, ఆయుధాల స్మగ్లింగ్, ఉగ్రవాద కార్యకలాపాల కోసం పాకిస్థాన్ డ్రోన్లను భారీగా ప్రయోగిస్తోంది. ఈ ముప్పును తిప్పికొట్టాలంటే యాంటీ-డ్రోన్ సాంకేతికతలో భారత్ తక్షణమే స్వయంసమృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని రక్షణ రంగ నిపుణులు కెప్టెన్ అనిల్ గౌర్ (రిటైర్డ్) పేర్కొన్నారు. ఈ క్రమంలో సరిహద్దుల్లో మారుతున్న డ్రోన్ యుద్ధ స్వరూపం ఏమిటి? దేశ రక్షణ కోసం భారత్ ఎలాంటి ముందస్తు వ్యూహాలు సిద్ధం చేసింది? అనే వివరాలను 'ఈటీవీ భారత్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సరిహద్దు భద్రత, డ్రోన్ వ్యవస్థకు సంబంధించి కీలక విషయాలను పంచుకున్నారు.కెప్టెన్ అనిల్ గౌర్: ప్రస్తుతం దేశ వ్యతిరేక కార్యకలాపాలకు డ్రోన్లు అత్యంత అనుకూలమైన సాధనాలుగా మారాయి. ఆర్మేనియా-అజర్‌బైజాన్ యుద్ధంలోనూ, ప్రస్తుతం మిడిల్ ఈస్ట్‌లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కూడా డ్రోన్లను ఎంత ప్రభావవంతంగా వాడుతున్నారో మనం చూస్తున్నాం. సరిహద్దుల్లో మాదకద్రవ్యా లు, ఆయుధాలు, ఉగ్రవాద నిధులను తరలించడానికి శత్రుదేశాలు వీటిని వాడుతున్నాయి. భారత్ ఈ ముప్పును గుర్తించింది.ఇందుకోసం యాంటీ డ్రోన్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. భారత్ అవసరమైన ఆయుధాలను, నిరోధక వ్యవస్థలను అభివృద్ధి చేస్తోంది. ఈ వ్యవస్థలు శత్రు డ్రోన్లను పూర్తిగా ధ్వంసం చేయగలవు. లేకుంటే వాటిని నిరుపయోగం చేయగలవు. కొన్నిసార్లు వాటి నియంత్రణను మన హస్తగతం చేసుకుని అవి ఎక్కడి నుంచి వచ్చాయో తిరిగి ఆ మూల స్థానానికే పంపి, వాటిలో ఉన్న ఆయుధాలతో అక్కడే పేలిపోయేలా కూడా చేయగలవు. భారత్ డ్రోన్ల నుంచి మనకు ఎటువంటి సమస్యలు రాకుండా అత్యుత్తమ ప్రయత్నాలు చేస్తోంది.కెప్టెన్ అనిల్ గౌర్ (రిటైర్డ్): ఇది చాలా తీవ్రమైన ముప్పు. ముఖ్యంగా పంజాబ్, జమ్ముకశ్మీర్ ప్రాంతాల్లో దీని ప్రభావం ఎక్కువ. ఎందుకంటే ఇక్కడి సరిహద్దుల్లో ఉండే దట్టమైన అడవి, భౌగోళిక పరిస్థితులు ఒక డ్రోన్ లోపలికి వచ్చి, మోసుకొచ్చిన సామాగ్రిని కింద పడేసి, తిరిగి వెనక్కి వెళ్ళిపోవడానికి చాలా అనుకూ లంగా ఉన్నాయి. పాకిస్థాన్ ఈ బలహీనతనే వాడుకుంటోంది. మనం చాలాసార్లు ఈ నెట్‌వర్క్‌కు సంబంధించిన వ్యక్తులను పట్టుకున్నాం. వారు తెచ్చిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నాం. అలాగే ఎన్నోసార్లు ఆ డ్రోన్లను కూల్చివేయడంలోనూ విజయం సాధించాం. ఆ డ్రోన్లలో వచ్చే వాటిలో ప్రధానంగా మాదక ద్రవ్యాలు, ఆ తర్వాత ఆయుధాలు, చివరగా కొంత నగదు ఉంటున్నాయి. ఈ రకంగా పాకిస్థాన్ భారత సరిహద్దు రాష్ట్రాలను, అలాగే అస్థిరపరచడానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంది.



# కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న వేర్‌హౌస్.. శిథిలాల కింద డజన్ల కొద్దీ వర్కర్లు..

**కోల్‌కతా, జూన్ 24:**
పశ్చిమ బెంగాల్‌లో భారీ ప్రమాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న వేర్‌హౌస్ కుప్ప కూలిన ఘటనలో డజన్ల కొద్దీ వర్కర్లు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఇద్దరు వర్కర్లు చనిపో యినట్లు తెలుస్తోంది. కోల్‌కతాలోని తరతలలో బుధవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు చెబుతున్న వివరాల మేరకు.. తరతలలో వేర్‌హౌస్ నిర్మాణం జరుగు తోంది. దాదాపు 50 మందిదాకా వర్కర్లు బుధవారం వేర్‌హౌస్‌లో పని చేస్తున్నారు. మధ్యాహ్నం ఉన్నట్టుండి వేర్‌హౌస్ కుప్పకూ లిపోయింది. వర్కర్లు అందరూ శిథిలాల కింద చిక్కుకుపోయారు.ఇది గమనించిన స్థానిక జనం హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఇరుక్కుపోయిన వారిని బయటకు తీసుకువచ్చే ప్రయత్నాలు మొదలెట్టారు. ఇక, సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ సిబ్బంది, సైనికులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు 7 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. గ్యాస్ కట్టర్ల సాయంతో వేర్‌హౌస్ బీమ్‌లను కట్ చేసి మిగిలిన వారిని బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.



# పాకిస్థాన్ గగనక్షేత్రంలోకి ప్రవేశించిన ఎయిర్ ఇండియా విమానం

**న్యూఢిల్లీ:** ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ-321 ఢిల్లీ- అమృత్‌సర్ విమానం.. పాకిస్థాన్ వైమానిక క్షేత్రంలోకి ప్రవేశించింది. దీంతో కొంత ఉద్రిక్త క్షణాలు నెలకొన్నాయి. అయితే పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన తర్వాత రెండు దేశాల మధ్య సరైన సంబంధాలు లేని విషయం తెలిసిందే. సోమవారం రాత్రి ఎయిర్ ఇండియాకు చెందిన విమానం కొన్ని సెకన్ల పాటు పాక్ గగనతలంలోకి ప్రవేశించినట్లు తెలిసింది. ఈ ఘటనపై దర్యాప్తు చేపడుతున్నట్లు ఎయిర్ ఇండియా చెప్పింది. పాక్ వైమానిక క్షేత్రంలోకి ప్రవేశించిన విషయాన్ని పైలట్ గుర్తించాడని, పాకిస్థాన్ ఎయిర్ ట్రాఫిక్ అథారిటీ నుంచి పైలట్‌కు వార్నింగ్ మెసేజ్‌లు వచ్చినట్లు తెలిసింది.సోమవారం రాత్రి 9.18 నిమిషాలకు ఢిల్లీ నుంచి ఆ విమానం టేకాఫ్ తీసుకున్నది. అయితే అమృత్‌సర్‌లో 10.30 నిమిషాలకు ఆ విమానం ల్యాండ్ కావాలి. కానీ అనుకోకుండా ఆ విమానం పాక్ ఎయిర్‌స్పేస్‌లోకి ఎంటరైంది. ఆ సమయంలో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు శ్రీ గురు రామ్ దాస్ జీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మేనేజింగ్ అధికారి తెలిపారు.

# లండన్ హైకోర్టులో నీరవ్ మోదీకి గట్టి ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ:**భారత్ నుంచి పారిపోయిన ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ కి లండన్ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా దాఖలు చేసిన కేసులో నీరవ్ మోదీ తన కంపెనీ రుణం కోసం ఇచ్చిన వ్యక్తిగత గ్యారెంటీ 10.7 మిలియన్ డాలర్ల (సుమారు రూ.100 కోట్లు) కంటే ఎక్కువ చెల్లించాల్సిందేన ని కోర్టు తీర్పునిచ్చింది. లండన్ సర్క్యూట్ కమర్షియల్ కోర్ట్ జడ్జి జస్టిస్ సైమన్ టింక్లర్ జూన్ 23 నాటి తీర్పులో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. అసలు మొత్తం 4.1 మిలియన్ డాలర్ల తో పాటు దానికి సంబంధించిన వడ్డీని కూడా నీరవ్ మోదీ నుంచి వసూలు చేయాలని ఆదేశిం చారు.ఈ గ్యారెంటీ చెల్లదని, తనకు సరైన డిమాండ్ నోటీసులు రాలేదని నీరవ్ మోదీ చేసిన వాదనలను కోర్టు పూర్తిగా తోసిపుచ్చింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా జూలై 2012లో దుబాయ్ ఆధారిత 'ఫైర్‌స్టార్ డైమండ్ ఎఫ్‌జెడ్‌ఈ' అనే నీరవ్ మోదీకి చెందిన సంస్థకు భారీ రుణా న్ని మంజూరు చేసింది. ఈ రుణ సదుపా యానికిగాను ఆగస్టు 3, 2013న నీరవ్ మోదీ వ్యక్తిగత పూచీకత్తు ఇచ్చారు. అయితే 2018 ప్రారంభంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో జరిగిన భారీ కుంభకోణం వెలుగులోకి రావడం తో.. బ్యాంక్ ఆఫ్ తీసుకుంది.2018 మార్చి, ఏప్రిల్ నెలల తోపాటు అక్టోబర్ 2025లో కూడా బ్యాంకు పంపిన డిమాండ్ నోటీసులను నీరవ్ మోదీ, అతడి కంపెనీ పట్టించుకోలేదు. పీఎన్‌బీ కుంభకోణం కారణంగా ఫైర్‌స్టార్ గ్రూప్ కార్యకలాపాలు, నీరవ్ మోదీ అప్పులు తీర్చే సామర్థ్యం పూర్తిగా రుణాన్ని వెనక్కి తీసుకోవడం సమర్థనీయమేనని కోర్టు అభిప్రాయపడింది.

